తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
22 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# గ్రేటర్ ఓటర్లు ఒక కోటి



**హైదరాబాద్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :**
గ్రేటర్ హైదరాబాద్‌లో ఓటర్ల సంఖ్య ఫస్ట్ టైమ్ కోటి దాటింది. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం గ్రేటర్ హైదరాబాద్‌లో కోటి 5 వేల మంది ఓటర్లు ఉన్నారు. తెలంగాణలోని మొత్తం ఓటర్లలో 30 శాతం ఓటర్లు గ్రేటర్ పరిధిలోనే ఉన్నారు. మొత్తం 26 నియోజకవర్గాల్లో గ్రేటర్ హైదరాబాద్ విస్తరించి ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలకు గ్రేటర్ పరిధి విస్తరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల టైమ్‌లో గ్రేటర్ పరిధిలో 99 లక్షల మంది ఓటర్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య కోటి దాటింది. ఇక గడిచిన ఐదేళ్లలో దాదాపు 15 లక్షల ఓటర్లు వచ్చి చేరారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 45 లక్షల ఓటర్లు ఉండగా.. రంగారెడ్డి జిల్లా పరిధిలో 31 లక్షలు, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పరిధిలో 28 లక్షల 75 వేల ఓటర్లు ఉన్నారు. ఇక నియోజకవర్గాల పరంగా శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7 లక్షల 47 వేల మంది ఓటర్లు ఉన్నారు. అతి తక్కువగా చార్మినార్ పరిధిలో 2 లక్షల 28 వేల మంది ఓటర్లు ఉన్నారు.

## చిలకమర్రి నరసింహ పై చర్యలు తీసుకోవాలి

**గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మై హెూమ్ గ్రూప్ సంస్థపై అసత్య ఆరోపణలు**
**శంషాబాద్ జోన్ డిసిపి నారాయణ రెడ్డికి ఫిర్యాదు చేసిన గ్రామస్థులు**

**శంషాబాద్, ఏప్రిల్ 21 ( జనంసాక్షి ) :** మండల పరిధిలోని ముచ్చింతల గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మై హెూమ్ గ్రూప్ సంస్థ యజమాన్యంపై అసత్య ఆరోపణలు చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ముచింతల గ్రామస్తులు ఆదివారం శంషాబాద్ జోన్ డిసిపి



నారాయణరెడ్డి ని కలిసి చిలకమర్రి నరసింహం పై ఫిర్యాదు చేశారు. ముచ్చింతల గ్రామ అభివృద్ధికి సహకరిస్తు ప్రభుత్వ పాఠశాలను నూతనంగా నిర్మించి విద్యార్థుల భవిష్యత్తు, జీవ ఆసుపత్రి ఏర్పాటు చేసి ఎంతోమంది అభాగ్యులకు వైద్య సదుపాయం కల్పిస్తున్న మై హెూమ్ సంస్థ పై ఫిర్యాదు చేసిన చిలకమర్రి నరసింహపై బ్లాక్ మెయిల్ కేసు నమోదు చేయాలని ముచింతల గ్రామస్తులు శంషాబాద్ జోన్ డిసిపి నారాయణ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుల్లో గ్రామస్తులు చంద్రయ్య, జనార్ధన్ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బట్టు రాజమల్లేష్

**మొయినాబాద్, ఏప్రిల్ 21(జనం సాక్షి):**



బిజెపి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిన్న మంగళారం గ్రామం అనుబంధ గ్రామమైన వీరన్నపేట్ గ్రామస్తులు బట్టు రాజమల్లేష్ నియమిస్తూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు టి యాదిష్ నియమిస్తూ జారీ చేశారు. ఈ సందర్భంగా యువ మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు రాజమల్లేష్ మాట్లాడు తూ నా మీద విశ్వాసంతో ఈ బాధ్యత అప్పజెప్పిన యువమోర్చా బలోపేతం కోసం పార్టీ అభివృద్ధికై కట్టుబడి పని చేస్తా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నిజమే లక్ష్యం గా పనిచేస్తా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత 15లో భారత దేశాన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నారని ఎన్నో సమీక్ష పథకాలు అమలు చేశారని 2047 వరకు అభివృద్ధి చెందిన వికసిత్ భారత్ లో యువత పాత్ర చాలా కీలకమని విమోచన మరింత బలపరుస్తా నని అన్నారు గతంలో నిర్వహించిన బాధ్యతలు ఏబీవీపీ మొయినాబాద్ మండల్ అధ్యక్షునిగా చేవెళ్ల బాగ్ కన్వీనర్గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చేవెళ్ల యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించారు యువ మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రావడానికి సహకరించిన పెద్దలు ప్రకాష్ అంజన్ కుమార్ రత్నం మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు

## కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అండగా బడంగ్పేట్

**చెరుకుపల్లి వెంకటరెడ్డి**

**మహేశ్వరం, ఏప్రిల్ 21 (జనం సాక్షి)**
బడంగ్పేట్ కార్పొరేషన్ బాలాపూర్ 4 డివిజన్లకు చెందిన పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ కోఆర్డినేటర్లు, బూతు లెవల్ ఏజెంట్ల సమావేశం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి జోరాల ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి, 144 కోట్ల భారతీయుల ఆశయాలు, ఆకాంక్షలను నెరవేర్చేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని, అది ఒక్క నరేంద్ర మోడీతోనే సాధ్యమ న్నారు గడిచిన 10 సంవత్సరాల పాలనలో భారతదేశ ఖ్యాతిని ప్రపంచం నలువైపులా విస్తరిస్తూ, దేశంలో ఉన్న అనేక పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తూ, అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ, దేశంలో ఉన్న పేద ప్రజలందరికీ గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తూ, కిసాన్ సామ్మాన్ నిధి, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రైతులకు, గృహ నిర్మాణాలకు నిధులు ఇచ్చి, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఇంటింటికి ఉచితంగా మరుగుదొడ్లు



నిర్మించి, ఆత్మ నిర్భర భారత్‌లొ భాగంగా వీధి వ్యాపారులకు 10000 రూపాయలు ఉచితంగా అందజేసిన బిజెపి ప్రభుత్వం యొక్క లబ్ధిదారులు అన్ని కాలనీలలో అన్ని ప్రదేశాలలో ఉన్నారని, వారందరూ కూడా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి అత్యధికమైన మెజార్టీతో గెలిపించడానికి ముందుకొస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలను శంకర్ రెడ్డి గడ్డం వెంకటేష్, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి , రావుల మల్లేష్, కళ్యెం లక్ష్మారెడ్డి కొంతం సంపత్ రెడ్డి, పన్నాల భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు

## నేడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్‌కు తరలిరండి

రాజేంద్రనగర్ : భాజపా అధ్యక్షుడు జి. బాబురావు ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం భాజపా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ హజరై మాట్లాడుతూ సోమవారం జరుగనున్న చేవెళ్ళ భాజపా పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ దాఖలు సందర్భంగా ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ , ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి పాల్గొంటారు. నామినేషన్ కు ముందు బుద్వేల్‌లోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం దగ్గరినుండి రాజేంద్ర నగర్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ గా దాదాపు 50 వేల మంది కార్యకర్తలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, కె. సదానంద్, మూల శ్రీనివాస్ గౌడ్ ,కె. హరికిషన్. బాలకృష్ణ. సందీప్ ముదిరాజ్, వనితా రెడ్డి, నాగమణి ,టి. మల్లేష్, మల్లేష్ చారి, కవిత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా రంగారెడ్డి నగర్, న్యూ జర్నలిస్ట్, సిపిఐ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**చేవెళ్ల,ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపునకు ప్రచారంలో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలోని డీసీసీ ఉపాధ్యక్షుడు బండారీ ఆగి రెడ్డి, చేవెళ్ల ముడిమ్యాల సొసైటీ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, ఆధ్వర్యంలో న్యూ జర్నలిస్ట్, భగత్ సింగ్ కాలనీ, రంగారెడ్డి కాలనీ, సిపిఐ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వ చేపడుతున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలందరికీ చేరుతాయని చెప్పారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారి శైలజఆగి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సమత రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య గౌడ్, మద్దెల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజి సర్పంచ్ లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్,చేవెళ్ల ఎంపీసీటీ గుండాల రాములు, బండారి వెంకట్ రెడ్డి, కొండనోళ్ళ రామ్ రెడ్డి, మల్గారి మల్లా రెడ్డి, అత్తెల్లి రవీందర్ రెడ్డి, దుర్గాప్రసాద్, అనంత రాములు, యండి గాయసొద్దిన్, బిర్ల గణేష్ ప్రచారంలో పాల్గొన్నారు.

# బంజారాహిల్స్‌లో సరోజ్ ఫ్యాబ్రిక్స్ స్టోర్ ప్రారంభం




**హైదరాబాద్ ,ఏప్రిల్ 21 (జనం సాక్షి)**


ముంబైలో పేరుగాంచిన సరోజ్ ఫ్యాబ్రిక్స్ హైదరాబాద్ వాసుల కోసం నగరంలో అడుగు పెట్టింది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 11 లో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌ను శనివారం సినీనటి సోనియా సింగ్ ప్రారంభించారు. దక్షిణ భారతదేశంలో తన ఉనికిని చాటిన ఈ ముంబై ఫేమస్ ఫాబ్రిక్ బ్రాండ్.. ఇక సౌత్ ఇండియా అంతటా తన డిజైనర్ మార్కెట్‌ను విస్తరించనుంది. సరోజ్ ఫ్యాబ్రిక్స్ దేశవ్యాప్తంగా వివిధ పెద్ద ఫ్యాషన్ హౌస్‌లు, సెలబ్రిటీల ఫ్యాషన్ డిజైనర్లు, రన్‌వే షోలు, ప్రతిష్టాత్మకమైన ఫ్యాషన్ వీక్‌లకు ఒక సొల్యూషన్‌లా ఉంది.

హైదరాబాద్ నగరంలో 'సరోజ్ ఫ్యాబ్రిక్స్' ప్రారంభోత్సవంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉందని సినీనటి సోనియా సింగ్ అన్నారు. ఇది కేవలం ఫాబ్రిక్ కాదని, ఇది మీ వాలెట్లలో సులభంగా ఉండే విలాసవంతమైన డిజైనర్ ఫ్యాబ్రిక్ అని పేర్కొన్నారు. అన్ని డిజైనర్ అవసరాలకు ఇది వన్-స్టాప్ సొల్యూషన్ అని చెప్పారు. స్టైలింగ్ నుంచి డిజైనర్ ఫ్యాబ్రిక్స్, అన్‌స్టిచ్డ్ సూట్‌లు, దుపట్టాల వరకు అన్నీ ఇక్కడ కవర్ చేయబడ్డాయన్నారు.

సరోజ్ ఫ్యాబ్రిక్స్ డైరెక్టర్ అశోక్ మోడీ మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు అత్యుత్తమ ఫ్యాబ్రిక్స్ అనుభవాన్ని అందించడంపట్ల తాము సంతోషంగా ఉన్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ అతిపెద్ద ఫ్యాబ్రిక్స్ షోరూమ్ డిజైనర్లకు ఒక వరమవుతుందన్నారు. పెళ్లి, రోజువారీ ఫ్యాషన్ ఫ్యాబ్రిక్‌ల కోసం ఈ స్టోర్ ను ప్రత్యేక గమ్యస్థానంగా తీర్చిదిద్దామని చెప్పారు. దాదాపు 50 సంవత్సరాలుగా సరోజ్ ఫ్యాబ్రిక్స్.. ఫ్యాషన్ డిజైనర్లు, సినిమాలు, సీరియల్స్, ఎగుమతిదారులు, బోటిక్ యజమానులు, ఫ్యాషన్ పరిశ్రమకు అత్యుత్తమ నాణ్యతగల బట్టలను సరఫరా చేసి నమ్మకాన్ని సంపాదించుకుందని తెలిపారు.

ఫ్యాన్సీ సిల్క్‌ల నుంచి క్లాసీ లినెన్‌ల వరకు, అందమైన ప్రింట్‌ల నుంచి సున్నితమైన ఎంబ్రాయిడరీల వరకు బంజారాహిల్స్ స్టోర్‌లో ఉన్నాయన్నారు. పెళ్లి దుస్తులు, రోజువారీ దుస్తులకు అవసరమైన అన్ని వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచామని చెప్పారు. ఇవే కాకుండా కుర్తాలు, షేర్వానీలు, జాకెట్‌ల కోసం వరుడికి మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు అవసరమైన దుస్తుల కోసం బ్రోకేడ్‌లు, సిల్క్స్, వెల్వెట్‌లు లాంటి ఫ్యాబ్రిక్‌లను ఎంచుకునే అవకాశం ఉందన్నారు.

## జైన్ సమాజ్‌కు అన్ని వేళలా అందుబాటులో ఉంటా: మాజీ మంత్రి తలసాని



**హైదరాబాద్ ,ఏప్రిల్ 21 (జనం సాక్షి)**


పంచ సూత్రాలను పాటించడం ద్వారానే మానవులు మోక్షాన్ని పొందగలుగుతారని సూచించిన మహనీయుడు మహావీర్ అని మాజీ మంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మహావీర్ జయంతి సందర్భంగా నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జైన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహావీర్ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహావీర్ సూచనలు, బోధనలు అనుసరించదగినవని పేర్కొన్నారు. జైన్ సేవా సంఘ్ మహావీర్ బోధనలను అనుసరించి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని గుర్తు చేశారు. కరోనా సమయంలో కూడా పలు సేవా కార్యక్రమాలు చేపట్టి అనేక మందికి అండగా నిలిచిందని తెలిపారు. జైన్ సేవా సంఘ్‌కు ఒక అద్భుతమైన భవనం ఉండాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం ఉప్పల్ భగాయత్‌లో స్థలం కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. జైన్ సమాజ్‌కు తాను అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, వారు చేసే కార్యక్రమాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమలో జైన్ సేవా సంఘ్ అధ్యక్షులు యోగేష్ సింఘి, మైనారిటీ కమిషన్ సభ్యులు హిమాన్షు బాప్నా, అశోక్ జైన్, సురేష్ సురానా, కైలాష్ బండారీ, సుభాష్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను మరిచి తిట్ల పురాణం.. సీఎం రేవంత్‌పై కేపీ వివేకానంద ఆగ్రహం

**హైదరాబాద్ :** బహిరంగ సభల్లో సీఎం రేవంత్ అభ్యంతరకర భాష వాడుతున్నారని.. సీఎం అని, ఇచ్చిన హామీలను మరిచి తిట్ల పురాణం అందుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలకే రేవంత్ ప్రజల విశ్వాసం కోల్పోయారన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఉనికి కోల్పోయిందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని.. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు ప్రజలకు అఫిడవిట్లు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ స్థానాలు గెలవకపోతే సీఎం కుర్చీ పోతుందని రేవంత్ రెడ్డి భయపడుతున్నారని విమర్శించారు. ఆగస్టు నెలలో రైతు రుణమాఫీ చేస్తామని మహబూబాబాద్, మెదక్ సభల్లో రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణం చేశారని.. దేవుడిపై ప్రమాణం చేసి ఓట్లు అడగడం అంటే ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. 420హామీలు నెరవేర్చడానికి రేవంత్ రెడ్డి ఎంతమంది దేవుళ్లపై ప్రమాణం చేస్తారని ప్రశ్నించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని తొక్కి రేవంత్ సీఎం అయ్యారన్నారు. రేవంత్ నాయకత్వాన్ని వీహెచ్, సర్వే సత్యనారాయణ, మోత్కుపల్లి నర్సింహులు వ్యతిరేకిస్తున్నారన్నారు.

### మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి కూతురు
## వివాహానికి హాజరైన డాక్టర్ మెతుకు ఆనంద్



**మోమిన్ పేట ఏప్రిల్ 21( జనం సాక్షి) :**
వికారాబాద్ నియోజకవర్గంలోని దేవరంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామ్ చంద్రారెడ్డి కూతురు వివాహం శంకర్పల్లి లోని బద్దం కృష్ణారెడ్డి కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది ఈ వివాహ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొని వధూవరులను హర్షవర్ధన్ రెడ్డి నవ్య రెడ్డి లను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రామచంద్ర రెడ్డి అరవింద్ రెడ్డి భోజిరెడ్డి డాక్టర్ వెంకట్రాంరెడ్డి కరుణాకర్ రెడ్డి మర్రి కృష్ణారెడ్డి మహేందర్ రెడ్డి నవీన్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి సభ్యులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

### 23న జరిగే విశ్వకర్మ ఆత్మీయ
## సమ్మేళనం విజయవంతం చేయాలి


### బిజెపి విశ్వకర్మ కౌశిల్ రాష్ట్ర కో కన్వీనర్ కౌలే జగన్నాథం

**ఎల్బీనగర్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**



ఈనెల 23న నాగోల్ లో శుభం కన్వెన్షన్ హాలులో జరిగే విశ్వ కర్మల ఆత్మీయ సమ్మేళనంను విజయ వంతం చేయాలని బిజెపి విశ్వకర్మ కౌశిల్ రాష్ట్ర కో కన్వీనర్ కౌలే జగన్నాథం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన బిన్ రెడ్డి నగర్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణు లందరూ తరలిరావాలని కౌలే జగన్నాథం పేర్కొన్నారు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు విశ్వబ్రాహ్మణులంతా మద్దతు తెలిపి కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి



**కొడంగల్ ఏప్రిల్21(జనం సాక్షి):** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ మూడవ వాడ్ యందు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గొల్ల బుగ్గప్ప కుమారుడు వివాహ వేడుకలో కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు,కార్యక్రమములో స్థానిక కౌన్సిలర్ శంకర్ నాయక్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులకు అశీర్వచనాలు

### రాష్ట ఓబిసి డిపార్ట్మెంట్ కన్వీనర్ సునీత సంపత్

**తాండూరు ఏప్రిల్ 21(జనంసాక్షి) :**



నూతన వదువరులను రాష్ట్ర ఓబిసి డిపార్ట్మెంట్ కన్వీనర్ సునీత సంపత్ దంపతులు ఆశీర్వదించారు. ఆదివారం తాండూరు పట్టణంలో ని వివిధ కళ్యాణ మండపంలో జరిగిన పలు వివాహది శుబకార్యంలో రాష్ట్ర ఓబిసి డిపార్ట్మెంట్ కన్వీనర్ సునీత సంపత్ దంపతులు పాల్గొనినూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఓబిసి డిపార్ట్మెంట్ కన్వీనర్ సునీత సంపత్ దంపతులు నిండు నూరేళ్ళ సంతోషంగా ఉండాలని దీవించారు.వివాహాది శుభకార్యక్రమాలలో అయా కుటుంబ సభ్యులు, బందుమిత్రులు తదితరులు ఉన్నారు.